- ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్..కేవలం కోటిన్నర!
- నేటి నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా
- మొదటి రోజే 100 ఉత్తర్వులకు ట్రంప్ సిద్ధం
- భూకేంద్రంలో మరో పొర: ఆస్ట్రేలియా సైంటిస్టులు
- గణతంత్ర వేడుకల ముఖ్య అతిథి సుబియాంతో!

.. లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

భోగి పండుగ శుభాకాంక్షలు

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 13.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 199 || వెల (Price) రూ.6.50 | భోగి


సోమవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-00. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం తిథి: పౌర్ణమి తెల్లవారుజామున 3-56 వరకు. నక్షత్రం: ఆరుద్ర ఉదయం 10-38 వరకు, తదుపరి పునర్వసు. వర్జ్యం: రాత్రి 10-27 నుంచి రాత్రి 12-01 వరకు. రాహుకాలం: ఉదయం 8-13 నుంచి ఉదయం 9-37 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-00 నుంచి పగలు 3-45 వరకు. అమృతకాలం: లేదు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## యూరియా కోసం రైతులు బారులు

రాష్ట్రమంతటా యాసంగి సాగు జోరుగా సాగుతున్నది. ఈ సీజన్‌లో మక్కజొన్న, వరి, మిర్చి పంటలు సాగు చేశారు. కానీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం సరిపోయినంత స్థాయిలో ఎక్కడా యూరియాను అందుబాటులో ఉంచలేదు. వేల టన్నులు అవసరమైన చోట వందల టన్నులను సరఫరా చేస్తున్నది. దీంతో రైతులు యూరియా కోసం ఇతర మండలాలవైపు పరుగులు తీస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఆదివారం యూరియా వచ్చిందని తెలియగానే రైతులు అక్కడ బారులుతీరారు. › 3

# కౌలురైతుకేది భరోసా?



నాడు లేఖ.. నేడు ధోకా

- కౌలురైతులకిచ్చిన మాట తప్పిన సీఎం రేవంత్
- వారికి కూడా రైతు భరోసా ఇస్తామని నాడు హామీ
- ఎన్నికల ముందు స్వయంగా లేఖ రాసిన రేవంత్
- కౌలురైతుల ఊసులేని రైతు భరోసా మార్గదర్శకాలు
- 23 లక్షల మంది కౌలు రైతులకు కాంగ్రెస్ ధోకా
- ఎన్నికలప్పుడు వాడుకొని వదిలేశారనే విమర్శలు

హైదరాబాద్, జనవరి 12(నమస్తే తెలంగాణ): 'రాష్ట్రంలో కౌలురైతులకు ఎలాంటి ఆదరణ, మద్దతు దక్కడం లేదు. రైతుబంధు పథకం వర్తించక వెక్కిరిస్తున్న జీవితాలను చూస్తూ వేదనతోనే పబ్బం గడుపుతున్నారు. రాష్ట్రంలో మీలాంటి కౌలురైతులు 22 లక్షల మంది ఉన్నారు. 40% సాగుభూమి మీ ఆధీనంలోనే ఉన్నది. ఆత్మహత్య చేసుకుంటున్న రైతుల్లో 80% కౌలు రైతులే ఉన్నారు. ప్రభుత్వం మీపై కనికరం చూపడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కౌలురైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు రైతు భరోసా అందిస్తాం. కౌలురైతులెవరూ ఆందోళన చెందొద్దు..' -ఇదీ 2023 సెప్టెంబర్ 13న పీసీసీ అధ్యక్షుడి › 3వ పేజీలో

### గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్ పెడితే రైతు భరోసా కట్

ప్లాంట్ ఏర్పాటు చేసే స్థలాలకు నాలా కన్వర్షన్ › 3

### భూభారతిలోని సాగు భూములకే రైతు భరోసా

- పథకం అమలు బాధ్యత జిల్లా కలెక్టర్లదే
- ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం › 3
- ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో పెట్టని సర్కారు
- శుక్రవారం ఉత్తర్వులిస్తే.. ఆదివారం బహిర్గతం

### మరో రైతు ఆత్మహత్య

- రెండు ఎకరాలు సొంతంగా.. 10 ఎకరాలు కౌలుకు
- దిగుబడులు రాక.. అప్పుల భారం మోయలేక వరంగల్ జిల్లాలో వెంకన్న బలవన్మరణం › 3

# భువనగిరి నిర్బంధం

- ఎక్కడికక్కడ నేతల అరెస్టు... రోజంతా ఉద్రిక్తత
- కాంగ్రెస్ గూండాగిరీపై భగ్గుమన్న గులాబీ శ్రేణులు
- బీఆర్‌ఎస్ ఆఫీస్‌పై దాడికి నిరసనగా ఆందోళనలు
- మహాధర్నా పిలుపుతో పట్టణమంతా పోలీసు ఆంక్షలు
- నిర్బంధాన్ని లెక్కచేయక బీఆర్‌ఎస్ శ్రేణుల ఆందోళన
- కవ్వించే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు



భువనగిరిలోని జూనియర్ కాలేజీ ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

యాదాద్రి భువనగిరి, జనవరి 12 (నమస్తే తెలంగాణ): ఎక్కడ చూసినా భారీగా మోహరించిన భద్రతా బలగాలు.. ఎక్కడికక్కడ బారికేడ్లు.. గుర్రాలపై పోలీసుల చక్కర్లు.. పట్టణం చుట్టూ చెక్ పోస్టులు.. పట్టణంలోకి వచ్చేవాళ్లపై ఆంక్షలు.. గులాబీ దళం ఆందోళనలు.. బీఆర్‌ఎస్ నేతలు కనిపిస్తే అరెస్టులు.. ఇదీ ఆదివారం భువనగిరిలో కనిపించిన ఉద్రిక్త దృశ్యాలు. భువనగిరిలో బీఆర్‌ఎస్ ఆందోళనలతో పోలీసుల ఆంక్షలు, అరెస్టులతో ఉమ్మడి నల్లగొండ జిల్లా అట్టుడికింది. బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నేతలు దాడికి పాల్పడటంతో గులాబీ పార్టీ ఆదివారం › 10వ పేజీలో



# మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

- కొన్నాళ్లుగా అనారోగ్యం.. గుండెపోటుతో మృతి
- నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు
- రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరు
- ఉద్యమసమయంలో కేసీఆర్‌తో అడుగులు
- సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయాం: కేసీఆర్

హైదరాబాద్ (నమస్తే తెలంగాణ)/ఖైరతాబాద్/అలంపూర్, జనవరి 12: రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం (72) ఆదివారం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్‌ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని › 2వ పేజీలో

# అమ్మకానికి మదర్ డెయిరీ!



- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30.5 ఎకరాల విక్రయానికి ప్లాన్
- ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో భూముల విక్రయమే ఎజెండా
- ఇంతకుముందు ఒత్తిడి వచ్చినా ఒప్పుకోని బీఆర్‌ఎస్ సర్కారు

యాదాద్రి భువనగిరి, జనవరి 12 (నమస్తే తెలంగాణ): మదర్ డెయిరీకి గడ్డు కాలం దాపురించిందా? కాంగ్రెస్ హయాంలో నార్ముల్‌ను ఖతం చేసే కుట్రలు చేస్తున్నారా? పాడి రైతులకు వరమైన యూనియన్‌ను కాలగర్భంలో కలిపేందుకు పన్నాగాలు జరుగుతున్నాయా? అంటే.. అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఫిబ్రవరి 7న సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి, మదర్ డెయిరీ భూముల విక్రయాన్ని ఎజెండాగా పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార › 8వ పేజీలో



కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఛాతీపై చెయ్యి పెట్టి నెట్టివేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

# రాజీనామా చేసే దమ్ముందా?

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు కౌశిక్‌రెడ్డి సవాల్
- ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నవ్ అని నిలదీత
- పార్టీ మారిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరిక
- కరీంనగర్ సమీక్షలో ఎమ్మెల్యేల వాగ్వాదం.. ఉద్రిక్తత
- కౌశిక్‌రెడ్డిని బలవంతంగా లాక్కెళ్లిన పోలీసులు

కరీంనగర్/హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): 'నువ్వు ఏ పార్టీ నుంచి మాట్లాడుతున్నవో చెప్పు.. పార్టీ మారిన నీకు మాట్లాడేహక్కు లేదు.. రాజీనామా చేసే దమ్ముందా?' అంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను నిలదీశారు. ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి › 2వ పేజీలో

# శాంతి భద్రతల రక్షణలో రేవంత్ ఫెయిల్!

- హింసకు సీఎం ప్రోత్సాహం
- కేంద్రం జోక్యం చేసుకోవాలి
- రాష్ట్రపతి పాలన విధించాలి
- ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరిస్తే పతనమే
- సీఎం తీరుపై నిప్పులుచెరిగిన మాజీమంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, జనవరి 12: సంక్షేమంలో విఫలమైన రేవంత్‌రెడ్డి హింసాత్మక చర్యలను ప్రోత్సహిస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. భువనగిరిలో దాడులు చేసిన వారిని పోలీసులే ప్రోత్సహించినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు. సిద్దిపేటలో ఆదివారం మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్నది రేవంత్‌రెడ్డి కాబట్టి, ఆయనే హింసాత్మక ఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మౌనం › 2వ పేజీలో








ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు
**ఐదుగురు నక్సల్స్ మృతి** › 7

హైడ్రాకు సుమోటో కేసులు పెట్టే అధికారం!
సంక్రాంతి తర్వాత ప్రత్యేక పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు › 11

బ్రాహ్మణ పరిషత్‌కు మొండిచెయ్యి!
బడ్జెట్‌లో కేటాయింపులు.. విడుదలకాని నిధులు › 2







# మద్యం ధరల పెంపులో ఎమ్మెల్యే హస్తం!

**చక్రం తిప్పుతున్న ఉత్తర తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత**

- మద్యం వ్యాపారిగా సీఎం సమీక్ష సమావేశానికి హాజరు
- డిస్టిలరీలు, బ్రూవరీల పక్షాన ధరల పెంపునకు డిమాండ్
- ఆ మేరకు ధరలు పెంచేందుకు సిద్ధమవుతున్న సర్కారు
- రూ.45 వరకు పెరిగిన ఆ మద్యం వ్యాపారి షేర్ల విలువ




హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): మద్యం బేసిక్ ధరలు పెంచాలన్న డిస్టిలరీలు, బ్రూవరీల డిమాండ్‌కు అనుగుణంగా నిర్ణయం తీసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. చీప్, మీడియం, ప్రీమియం లిక్కర్లకు క్యాటగిరీలవారీగా ప్రతి పెట్టెకు కనిష్ఠంగా రూ.50 నుంచి గరిష్ఠంగా రూ.150 వరకు అదనపు ధర చెల్లించాలని డిస్టిలరీలు అడుగుతున్నాయి. ఆ మేరకు ధరలు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలిసింది. ఇందుకోసం ఉత్తర తెలంగాణ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, మద్యం వ్యాపారి రింగ్ లీడర్‌గా మారి చక్రం తిప్పుతున్నట్టు సమాచారం. దీంతో ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు చెందిన లిక్కర్ కంపెనీ షేర్ల విలువ గత రెండు, మూడు రోజులుగా రూ.45 వరకు పెరిగినట్టు షేర్ మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఈ ప్రచారానికి ఊతమిస్తూ.. సచివాలయంలో శనివారం జరిగిన ఎక్సైజ్‌శాఖ సమీక్షా సమావేశానికి సదరు ఎమ్మెల్యేను కూడా ఆహ్వానించటం, సీఎం, సీఎస్ ఆయనతోనే కూర్చొని మద్యం › 2వ పేజీలో

## పదవుల కోసమే పార్టీలు మారుతున్నరు

- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్
- నేను ఫిరాయింపులపై మాట్లాడితే బాగుండదు అయినప్పటికీ మాట్లాడక తప్పడం లేదు:సీఎం › 11

- నిరసన ముగ్గులు



సిరిసిల్లలోని 32వ వార్డులో 'తులం బంగారం కట్' అంటూ మహిళ వేసిన ముగ్గు

**నమస్తే తెలంగాణ ఎఫెక్ట్**

## రిటైర్డ్ ఎస్సైకి 52 లక్షలు

- ఎనిమిది నెలల ఎదురుచూపుల ఫలితం
- ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటానంటూ ఇటీవల సెల్ఫీ వీడియో
- బెనిఫిట్స్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ › 11
- దిగొచ్చిన సర్కారు.. బెనిఫిట్స్ మంజూరు